# పదవ తరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం
## సాంఘిక శాస్త్రం పేపరు – I & II
## మాదిరి ప్రశ్నాపత్రం (తెలుగు మాధ్యమం)

**సమయం: 3:55 Hrs** | **గరిష్ఠ మార్కులు : 100**

**నిబంధనలు:**

i) సమాధానాలు రాయడానికి 3.00 గంటలు. అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15 నిముషాలు సమయం కేటాయించబడింది.
ii) ప్రశ్నాపత్రంలో నాలుగు సెక్షన్ లు ఉన్నాయి.
iii) సెక్షన్ IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

### సెక్షన్ – I

**Note:** i) ఈ సెక్షన్ నందు ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువ సార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణింప అడుతుంది.
ii) అన్ని ప్రశ్నలకూ సమాధానం వ్రాయండి.
iii) ప్రతి ప్రశ్నకూ 1 మార్కు. 12×1= 12

**1. తూర్పు తీరమైదానమును మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి**
**1. ఉత్కళ తీరం 2. సర్కారు తీరం 3. ?**
**జ. కోరమాండల్ తీరం**

**2. క్రింది వానిలో అంత్య వస్తువు ఏది?**
**1. బియ్యం 2. ఊక 3. వడ్లు 4. ఇడ్లీ**
**జ. ఇడ్లీ**

**3. 2013 లో జరిగిన ఐ.పి.సి.సి. సదస్సు ఈ పట్టణంలో జరిగింది.**
**1. లండన్ 2. పారిస్ 3. వియన్నా 4. వార్సా**
**జ. వార్సా (పోలండ్)**

**4. క్రింది పట్టికలోని సమాచారాన్ని పరిశీలించి దిగువ ఇచ్చిన ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**


**భారతదేశంలో రంగాల వారీగా కార్మికుల వివరాలు (2009-10)**

| రంగం | ఉపాధి (%) |
|---|---|
| వ్యవసాయం | 83 |
| పరిశ్రమలు | 22 |
| సేవలు | 25 |

**ప్రశ్న: ఏ రంగం అతి తక్కువ మంది కార్మికులకు ఉపాధిని కల్పిస్తోంది.**
**జ. పరిశ్రమల రంగం (22%)**

**5. క్రింది ఇవ్వబడిన భారతదేశంలోని పట్టణాలను అవి ఉన్న స్థానాన్ని అనుసరించి ఉత్తరం నుండి దక్షిణ దిశగా అమర్చండి.**
**కన్యాకుమారి, లెహ్, భోపాల్, హైదరాబాదు, సిమ్లా**
**జ. లెహ్, సిమ్లా, భోపాల్, హైదరాబాదు, కన్యాకుమారి**

**6. క్రింది ఇవ్వబడిన బార్ గ్రాఫ్ ను పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**




**ప్రశ్న: దిగువ మధ్య తరగతి ప్రజల కాలరీల వినియోగం ఎంత?**
**జ. 1900 కిలో కాలరీలు**

7. మొదటి జతలోని సమాచారం మధ్య ఉన్న సంబంధం ఆధారంగా రెండవ జతను పూర్తిచేయండి.

ఫాసిజం : బెనిటో ముసోలినీ : : నాజీజం : ?

జ. అడాల్ఫ్ హిట్లర్

8. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన శాంతి సంస్థ ఏది?

జ. నానాజాతి సమితి

9. క్రింది ఇచ్చిన ఆర్థిక మాంద్య లక్షణాలలో సరికానిది ఏది?

ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, ధరలు పెరిగిపోవడం, గిరాకీ తగ్గడం.


జ. ధరలు పెరిగిపోవడం ( ఆర్థిక మాంద్య పరిస్థితులలో ధరలు పడిపోతాయి)

10. భారత దేశానికి ప్రధాన మంత్రిగా సేవలందించిన ఈ తెలుగు వ్యక్తిని గుర్తించి సమాధాన పత్రంలో ఆయన పేరు వ్రాయండి.



జ. పి.వి. నరసింహారావు గారు.(పాముల పర్తి వెంకట నరసింహారావు గారు)

11. క్రింది కాల పట్టికను పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానము వ్రాయుము.




ప్రశ్న: ఎన్.డి.ఏ ను విస్తరించి వ్రాయుము.

జ. నేషనల్ డెమోక్రాటిక్ అలయెన్స్.

12. పర్యావరణ ఉద్యమ సంస్థ “గ్రీన్ పీస్” ప్రధాన కార్యాలయం ఈ దేశంలో ఉంది.

జ. హాలండ్ (లేదా) నెదర్లాండ్స్

## సెక్షన్ – II

Note: i) అన్ని ప్రశ్నలకూ సమాధానాలు వ్రాయండి.

ii) ప్రతి ప్రశ్నకూ 2 మార్కులు 8X2=16

13. మెట్రో పాలిటన్ సిటీ అనగానేమి? ఉదాహరణ ఇమ్ము.

జ.. పది లక్షలు, కోటికి మధ్య జనాభా గల నగరాలు మెట్రో పాలిటన్ నగరాలు.

ఉదా: హైదరాబాద్, చెన్నై

14. బి.ఎం.ఐ అనగా నేమి?


జ. బాడీ మాస్ ఇండెక్స్. వయోజనులైన స్త్రీ పురుషులలో పోషకాహార స్థాయిని శరీర బరువు సూచికతో కొలుస్తారు

[బి.ఎం.ఐ = (బరువు కిలోలలో)/(మీటర్లలో ఎత్తు వర్గం)]

15. భూమి వేడెక్కడానికి మానవుడు ఏవిధంగా కారణమవుతున్నాడు?

జ. డీజిల్, పెట్రోల్ వంటి శిలాజ ఇంధనాలను అతిగా మండించడం, అడవులను నిర్మూలించడం. పరిశ్రమల నుండి అధికంగా విడుదల అయ్యే హరిత గృహ వాయువులు. ఫ్రిజ్ లు, ఎయిర్ కండిషనర్ల వాడకం, రసాయన ఎరువులు, పురుగుమందులు పరిమితికి మించి వాడడం. ఈ విధంగా పై మానవ కార్యకలాపాలు భూగోళం వేడెక్కడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.

16. ఇచ్చిన మ్యాప్ ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.




ప్రశ్న: భూమధ్య రేఖ ఏ ఖండాల గుండా వెళుతుంది?

జ. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా.

ప్రశ్న: భారతదేశం ఏ ఖండంలో ఉంది?

జ. ఆసియా

**17. రాజ్యాంగ సభ చర్చల నుంచి భారత రాజ్యాంగ రూపకల్పనలో పొందుపరచిన ఏకీకృత, సమాఖ్య సూత్రాలను వివరించండి.**

జ.

| ఏకీకృత లక్షణాలు | సమాఖ్య లక్షణాలు |
|---|---|
| 1. ఏక పౌరసత్వం.<br>2. చట్టాల నిర్మాణంలో కేంద్రానికి ఆధిక్యత.<br>3. ఏకీకృత న్యాయ వ్యవస్థ.<br>4. అఖిల భారత సర్వీసుల ఏర్పాటు. | 1. లిఖిత రాజ్యాంగం ఉంటుంది.<br>2. అధికారాల విభజన.<br>3. స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థ. |

**18. ఆపరేషన్ బర్గా అనగానేమి?**

జ.1. ఆపరేషన్ బర్గా అనేది కౌలు దారుల సంక్షేమానికి సంబందించినది.
2. కౌలుదార్లను భూస్వాములు బలవంతంగా తొలగించకుండా ఈ చట్టం రక్షణ కల్పించింది.
3. దీనిని ఫలితంగా పంటలో న్యాయ బద్ధమైన వాటా రైతుకు దక్కింది.
4. ఈ ఉద్యమం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరిగింది.

**19. క్రింది పేరాను చదివి మీ అభిప్రాయాన్ని వ్యక్తీకరించండి.**

**" పంజాబ్ లో తీవ్రవాదాన్ని అణచి వెయ్యడానికి ప్రభుత్వం చాలా తీవ్ర పద్ధతులను ఉపయోగించింది. వీటిల్లో అనేకం పౌరుల రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించాయని భావించారు. తీవ్రవాద కార్యకలాపాల వల్ల రాజ్యాంగం యంత్రాంగమే కుప్పకూలే అంచున ఉండటంతో మానవ హక్కుల, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన సమర్ధనీయమే అని చాలా మంది పరిశీలకులు భావించారు."**

జ. 1. తీవ్రవాదాన్ని అణచివేయడానికి ప్రభుత్వం ఉపయోగించిన తీవ్ర పద్ధతులను నేను సమర్థిస్తాను.
2. తీవ్ర వాద కార్యకలాపాలు దేశ సమగ్రతకు, రక్షణకు ముప్పు కాబట్టి అటువంటి సందర్భాలలో పౌరుల హక్కులకు తాత్కాలికంగా భంగం కలిగినా పర్వాలేదు.

**20. మీ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అనేక ప్రయోజనాలను నీవు ఏవిధంగా ప్రశంసిస్తావు.**


జ. 1. మా పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ అమ్మఒడి ద్వారా నగదు అందుతోంది, విద్యా కానుక కిట్ల ద్వారా ప్రభుత్వం మాకు నాణ్యమైన పుస్తకాలను, యూనీఫాం ను, బ్యాగ్, బెల్ట్, షూస్ వంటి వస్తువులను అందించింది.
2. గోరుముద్ద ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించింది. లైబ్రరీ పుస్తకాలు, క్రీడా సామాగ్రి అందజేయడం వల్ల విద్యార్థులందరిలో మంచి వ్యక్తిత్వ వికాసం, నడవడిక, ఆరోగ్యం పెంపొందుతుంది.
3. నాడు-నేడు ద్వారా అవసరమైన సౌకర్యాలు మా పాఠశాలలో కల్పించడం వలన ఎక్కువ మంది విద్యార్థులూ ఆకర్షితులవుతున్నారు.
4. పై పథకాలన్నింటి వల్లా నేను లబ్ది పొందాను. కనుక ప్రభుత్వ పథకాలను నేను అభినందిస్తున్నాను.

## సెక్షన్ – III

**Note: i) అన్ని ప్రశ్నలకూ సమాధానములు ఇవ్వండి.**
**ii) ప్రతి ప్రశ్నకూ నాలుగు మార్కులు.** **8X4=32**

**21. క్రింది పట్టిక లో సమాచారాన్ని బార్ గ్రాఫ్ లో చూపండి**
**భారత జనాభా : స్త్రీ పురుష నిష్పతి ( 1951-2011)**

| దశాబ్దం | లింగ నిష్పత్తి |
|---|---|
| 1951 | 946 |
| 1961 | 941 |
| 1971 | 930 |
| 1981 | 934 |
| 1991 | 929 |
| 2001 | 933 |
| 2011 | 943 |




**22. సేంద్రీయ వ్యవసాయం జీవ వైవిధ్యాన్ని ఎలా ప్రోత్సహిస్తుంది?**

A. 1. సేంద్రీయ వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు పురుగుమందులు ఉపయోగించబడవు
2. పర్యావరణ రీత్యా స్నేహ పూర్వక వ్యవసాయ పద్ధతులు మాత్రమే ఉపయోగించబడతాయి.
3.,పంట మార్పిడి, కంపోస్ట్ ఉపయోగించడం మరియు స్థానిక వనరులను ఉపయోగించడం వంటి పద్ధతులు ఉపయోగించబడతాయి.
4. ఒకటి లేదా రెండు పంటలకు బదులుగా పొలాలలో అనేక పంటలను ఉత్పత్తి చేస్తారు.

**23. హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విప్లవం నుండి మీరు ఏమి నేర్చుకుంటారు?**

జ. 1. ప్రభుత్వం మరియు హిమాచల్ ప్రదేశ్ ప్రజలు విద్యపై ఆసక్తి చూపారు. వారు చాలా పాఠశాలలను ప్రారంభించారు.
2. విద్య ఎక్కువగా ఉచితం అని నిర్ణయించారు.
3. ప్రభుత్వ బడ్జెట్‌లో వారు విద్యకు మంచి వాటాను కేటాయించారు.
4. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా వారు ప్రయత్నించారు.
5. చాలా మంది విద్యార్థులు తమ పాఠశాల అనుభవాన్ని ఆనందిస్తారు.

24. “ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న బోజనం పెట్టమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.” సుప్రీంకోర్టు ఈ చర్యను ప్రశంసించుము.


A. 1. ఇది నిజంగా ప్రశంసనీయమైనదే.
2. ఇది బాలలకు ఆహార భద్రతను కల్పిస్తుంది.,
3. ఇది పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుంది.
4. ఇది నికర హాజరు రేటును పెంచడానికి సహాయపడుతుంది.
5. 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలు దీని వలన లబ్ది పొందుతారు.
6. స్థానిక ప్రాంతాల్లో మాత్రమే లభించే ఆహార ధాన్యాలు అందులో వాడతారు కనుక అన్న దాత కూడా లాభపడతాడు.

25. అలీన ఉద్యమంలో ప్రధాన లక్ష్యాలేవి?

జ. 1. అమెరికా మరియు రష్యా శక్తి కూటములలో చేరకుండా తటస్థమైన, స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరించుటను అలీన విధానం అందురు.
2. అనేక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు దీనిని అనుసరించాయి.

లక్ష్యాలు:
అ)పేదరికం, అనారోగ్యం, అసమానత్వల పరిష్కారానికి కృషి
ఆ) పెరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రతను మిగిలిన దేశాలపై పడకుండా చూడటం.
ఇ) కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలను ఇరు విరుద్ధ కూటములలో చేరకుండా చూడటం.
ఈ) నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడం.

26. క్రింది పటమును చదివి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.




1. నర్మదా నది ఏ రాష్ట్రంలో సముద్రంలో కలుస్తుంది?
జ. గుజరాత్.
2. నర్మదా నదిపై నిర్మించబడిన ఏవైనా రెండు జలవిద్యుత్ ప్రాజెక్టుల పేర్లు వ్రాయండి.
జ. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు, రాణి అవంతిబాయి ప్రాజెక్టు, ఓంకారేశ్వర్ ప్రాజెక్టు, బార్గి ప్రాజెక్టు.

27. ప్రభుత్వ పనిని మెరుగు పరచడం, పర్యవేక్షించడంలో సమాచార హక్కు చట్టం పాత్రను నీవు ఏవిధంగా ప్రసంశిస్తావు?

జ. 1. సమాచార హక్కు చట్టం వలన ప్రజలు అడిగే సమాచారాన్ని సమకూర్చడానికి ప్రతీ ప్రభుత్వ శాఖ తమ యొక్క కార్యకలాపాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నాయి.
2. భద్రపరచిన సమాచారం ఆధారంగా శాఖల యొక్క పనితీరును ప్రభుత్వం అంచనా వేసే అవకాశం ఉంటుంది.
3. పని తీరు అంచనా ఆధారంగా శాఖాధిపతులకు సూచనలు సలహాలను ఇవ్వవచ్చు.
4. తద్వారా ప్రభుత్వం తన పనిని మెరుగు పర్చుకోవడమే కాక పారదర్శకంగా వ్యవహరిస్తుంది.
5. ప్రభుత్వంలో వివిధ శాఖల పనితీరును పర్యవేక్షించి మెరుగు పరచడానికి సమాచార హక్కు చట్టం తోడ్పడుతుంది.

28. ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి ఐక్య రాజ్య సమితి నిర్వహించే పాత్రను ప్రశంసించగలవు?

జ. 1. దేశాల మధ్య యుద్ధాలను నివారించడంలో ఐక్య రాజ్య సమితి కృషి ఎనలేనిది. అంతర్జాతీయ శాంతిని కాపాడుతూ ప్రపంచ యుద్ధాన్ని నివారించగలిగింది.
2. పాలస్తీనా సమస్యను పరిష్కరించి యూదులకు ఇజ్రాయిల్ దేశాన్ని ఏర్పరిచింది. కాశ్మీర్ లో భారత్, పాక్ ల మధ్య సమస్యను కొంత పరిష్కరించ గలిగింది.
3. అణ్వాయుధాలను తగ్గించడంలో విశేష కృషిని చేసింది.
4. అనేక వలస దేశాల్లోని కల్లోలాలను తొలగించి వాటికి స్వాతంత్ర్యం ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి చేపట్టిన శాంతి స్థాపక చర్యలన్నీ ప్రశంసించదగినవే.

## సెక్షన్ – IV

Note: i) అన్ని ప్రశ్నలకూ సమాధానములు వ్రాయండి. 5X8=40

ii) ప్రతి ప్రశ్నకూ 8 మార్కులు.

**29. భౌగోళిక స్థితి దృష్ట్యా భారతదేశ అభివృద్ధిలో హిమాలయాల ప్రాముఖ్యతను వివరించండి.**

జ. 1. హిమాలయాలు భారతదేశం యొక్క ఉత్తర భాగంలో సహజ సరిహద్దులుగా పనిచేస్తాయి.

2. తీవ్రమైన శీతాకాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లని గాలుల నుండి భారతదేశాన్ని రక్షిస్తాయి.

3. వేసవి వర్షాలకు హిమాలయాలే కారణం.

4. ఋతుపవన వర్షపాతానికి హిమాలయాలు కారణం.

5. హిమాలయాలు లేకపోతే, భారతదేశం ఎడారిగా మారి ఉంటుంది.

6. అవి అనేక శాశ్వత నదులకు హిమాలయాలు జన్మస్థలం

7. ఇవి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తారు.

8. హిమాలయ నదులు ఒండ్రుమట్టిని తెస్తాయి, దీని వలన ఉత్తర మైదానాలు ఎంతో సారవంతమైనాయి.

(లేదా)

**"ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు"ఈ వాక్యాన్ని వివరించండి?**

జ 1. చిన్న ఉత్పత్తిదారులు అంతరించిపోయారు.

2. బహుళ జాతి సంస్థల యొక్క దోపిడి పెరిగిపోయింది.

3. పట్టణాల సంఖ్య పెరిగింది.

4. వ్యవసాయ విధానాలలో అనేక మార్పులు సంభవించాయి.

5. కార్మిక చట్టాల సడలింపు వలన కార్మికుల శ్రమ దోపిడీకి అవకాశం దొరికింది.

6. కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయి.

7. పరిశ్రమల సంఖ్య పెరగడం వలన కాలుష్య ప్రభావం అధికం అయ్యింది.

8. సంపన్న వర్గ వినియోగదారులకు మేలు జరిగింది.

**30. "భవిష్యత్తు గురించి దృష్టిలో ఉంచుకోకుండా నీటి వాడకం భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలు కొరతకు దారితీస్తుంది." వ్యాఖ్యానించండి.**

జ. 1. నేడు భూగర్భ జలాలు ప్రజలకు ప్రధాన నీటి వనరు.

2. ఒక ప్రాంతంలో అత్యధికంగా నీటిని వెలికితీసినప్పుడు ఆ ప్రభావం దానికి అనుబంధంగా ఉన్న అనేక ప్రాంతాలపై పడుతుంది.

3. భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేందుకు మనం నీటి నిల్వను చేయాలి.

4. కాబట్టి వ్యక్తిగత భూ యజమానులు విచక్షణారహితంగా నీటిని తీయడానికి అనుమతించకూడదు.

5. కొన్ని పరిమితులు ఉండాలి.

6. భూమి యాజమాన్యం మరియు నీటిపై యజమాన్యానికి మధ్య సంబంధాన్ని తొలగించాలి.

7. ప్రభుత్వ ఆంక్షలు సరిగ్గా అమలు చేయాలి.

8. భూగర్భ జలాలను ఉమ్మడి వనరుగా పరిగణించాలి.

(లేదా)

**"దేశంలోని చాలా ప్రాంతాల్లో, అబ్బాయిలతో పోలిస్తే బాలికలకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు." భారతదేశంలో లింగ వివక్ష పై వ్యాఖ్యానించండి.**

1. మనది పురుష ఆధిపత్య సమాజం.

2. స్త్రీ అక్షరాస్యత రేటు తక్కువ.

3. ఇళ్ల వెలుపల పనిచేసే మహిళల సంఖ్య తక్కువగా ఉంటుంది. '

4. సాంప్రదాయకంగా, మన సమాజంలో, మహిళలకు సామాజిక జీవితంలో తక్కువ ప్రమేయం ఉంటుంది.

ఈ కారణాల వల్ల:

1. లింగ వివక్షత ఇప్పటికీ కొనసాగుతోంది.

2. సమాజ అభివృద్ధికి ఇది అడ్డంకి.

3. బాలురు మరియు బాలికలను సమానంగా చూడాలి.

**31. రెండు ప్రపంచ యుద్ధాలకూ గల కారణాలను క్లుప్తంగా రాయండి.**

జ) రెండు ప్రపంచ యుద్ధాలకు ప్రధానమైన కారణాలు:-

I. దురహంకార పూరితమైన జాతీయవాదము:-

1. జాతీయవాదము అనేది ఒక దేశములోని ప్రజల యొక్క భావజాలము.
2. ఇది తమ జాతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తూ ఇతరుల పట్ల ద్వేషాన్ని కలిగిస్తుంది.
3. జాతీయవాదం ఫలితంగా జర్మనీ, ఇటలీలు తమ జాతి గర్వాన్ని పెంచుకున్నాయి.

ii. సామ్రాజ్యవాదం:-

1. ఐరోపాలో పారిశ్రామిక మూలధనము అభివృద్ధి చెందడంతో పెద్దయెత్తున వలస ప్రాంతాలలో పెట్టుబడి పెట్టుటకై చూసారు.
2. అందువలన వలసలను స్థాపించడంలో ఐరోపా దేశాల మధ్య పోటీ పెరిగింది.
3. దీనినే సామ్రాజ్యవాదం అంటారు. ఆయా సామ్రాజ్యవాద దేశాల మధ్య తలెత్తిన విబేధాలే ప్రపంచ యుద్ధాలకు దోహదం చేశాయి.

iii. రహస్య ఒప్పందాలు:-

1. బిస్మార్క్ ఆస్ట్రియా మరియు ఇటలీతో త్రైపాక్షిక కూటమిని ఏర్పాటు చేశాడు.
2. రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు త్రైపాక్షిక ఒడంబడిక కూటమి ఏర్పాటు చేసుకున్నాయి.
3. ఈ రెండు కూటముల మధ్య ఏర్పడిన రహస్య ఒప్పందాలు యుద్ధాలకు కారణమైనాయి.

iv. సైనిక సహకారము:-

1. ఐరోపా దేశాలు పెద్ద సంఖ్యలో శాశ్వత సైన్యాలను పెంచాయి.
2. ఆయుధాలు సమకూర్చుకోవడంలో ఒకదానితో ఒకటి పోటీ పడ్డాయి.
3. ఆరు ప్రధాన దేశాలు తమ సైనిక ఖర్చును 300% కి పెంచాయి.
4. ఇవి ప్రపంచ యుద్ధాలకు దోహదం చేసింది.

(లేదా)

**భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల గురించి వివరించండి.**

జ. భారత రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చింది.

భారత రాజ్యాంగం లోని మౌలిక సూత్రాలు:

1. పార్లమెంటరీ విధానం :- భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంది.
2. ప్రాథమిక హక్కులు :- భారతదేశ పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులు కలవు.
3. ప్రాథమిక విధులు :- భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక హక్కులతో పాటు, 10 రకాల ప్రాథమిక విధులు ఉన్నాయి.
4. ఏక పౌరసత్వం :- భారతీయులు ఒకే పౌరసత్వాన్ని కలిగి ఉంటారు.
5. సమాఖ్య వ్యవస్థ :- భారతదేశంలో రాష్ట్రాలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి కేంద్ర ప్రభుత్వానికి లోబడి పనిచేస్తాయి.
6. స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ :- భారతదేశం స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ కలిగి ఉంది. ఇది రాజ్యాంగాన్ని రక్షిస్తుంది. న్యాయ సమీక్షాధికారాన్ని కలిగి ఉంటుంది.
7. ఆదేశిక సూత్రాలు :- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా నడుచుకోవాలో సూచిస్తాయి.
8. సార్వజనీన వయోజన ఓటు హక్కు :- 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులందరికీ ఓటు హక్కు కల్పించబడింది.

**32. దిగువ కాల పట్టికను చదివి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

**1. యు.ఎస్.ఎస్.ఆర్.ను విస్తరింపుము.**

జ. యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్

**2. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమి?**

జ. జర్మనీ పోలెండ్ పై దండెత్తడం.

**3. యూదులపై సామూహిక హత్యాకాండకు కారణమైన నాయకుడెవరు?**

జ. హిట్లర్

**4. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన సంవత్సరం ఏది?**

జ. 1945

(లేదా)

క్రింది సమాచారాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

*1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు*

| నేషనల్ ఫ్రంట్ 1989-1990 | యునైటెడ్ ఫ్రంట్ 1996-1998 | నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్ 1998-2004 |
|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు: జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకె ఎన్‌సి) | అధికారంలో ఉన్న పార్టీలు: జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, సిపిఐ, ఎజిపి, డిఎంకె, ఎంజిపి, | అధికారంలో ఉన్న పార్టీలు: జెడియు, ఎస్ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్, శివసేన |
| మద్దతునిచ్చిన పార్టీలు: సిపిఎం, సిపిఐ, బిజెపి | మద్దతునిచ్చిన పార్టీలు: సిపిఎం | మద్దతునిచ్చిన పార్టీలు: టిడిపి |

ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచు, అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొన్నాం.

1. నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వం పరిపాలించిన కాలం ఏది?

జ. 1998-2004

2. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు నిచ్చిన పార్టీ ఏది?

జ. సి.పి.ఎం.

3. ఎ.జి.పి ఏ రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ రాజకీయ పార్టీ?

జ. అస్సాం

4. పై వాటిలో అతి తక్కువ కాలం పరిపాలించిన సంకీర్ణ ప్రభుత్వం ఏది?

జ. నేషనల్ ఫ్రంట్

33. ఎ మరియూ బి గ్రూపులో ఇవ్వబడిన అంశాలను తప్పనిసరిగా గుర్తించాలి.

ఎ) మీకు ఇవ్వబడిన భారతదేశ అవుట్ లైన్ పటమునందు క్రింది పేర్కొన్న వాటిని గుర్తించండి.

1. నర్మదా నది 2. సిమ్లా 3. అండమాన్ నికోబార్ దీవులు 4. అనైముడి శిఖరం

లేదా


5. ఆరావళి పర్వతాలు 6. సిమ్లా 7. మలబారు తీరం 8. కర్కట రేఖ

బి) మీకు ఇవ్వబడిన ప్రపంచ అవుట్ లైన్ పటంలో క్రింది ప్రదేశాలను గుర్తించుము.


1. మధ్యధరా సముద్రం 2. శ్రీలంక 3. జపాన్ 4. ఫ్రాన్స్

లేదా

1. ఈజిప్ట్ 2. పోర్చుగల్ 3. చైనా 4. యు.ఎస్.ఏ



ఎ6 జమ్మూ కాశ్మీర్
ఎ2. హిమాచల్ ప్రదేశ్ రాజధాని - సిమ్లా
ఎ5. ఆరావళి పర్వతాలు
ఎ8. కర్కటరేఖ.
ఎ1. అమర్ కంటక్ వద్ద జన్మించిన నది - నర్మద
ఎ 4. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం - అనైముడి
ఎ3. బంగాళాఖాతంలో ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం – అండమాన్ నికోబార్ దీవులు
ఎ7. మలబారు తీరం



బి 4. ఫ్రాన్స్
బి 1. మధ్యధరా సముద్రం
బి 7 చైనా
బి 6. పోర్చుగల్
బి 8.యు.ఎస్.ఎ
బి 3.జపాన్
బి 5. ఈజిప్ట్
బి 2. శ్రీలంక